


తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI

శనివారం, 19 అక్టోబర్ 2024


## ధాన్యం కొనుగోలు కేంద్రాలు శనివారం ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 18(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలోని తహసీల్దార్ లు,ఎంపీడీఓ లు,ఎ ఓ లు,పి ఎ సి ఎస్ అధికారులు,ఐకేపీ సిబ్బంది,ఏపీఎం లతో జిల్లా కలెక్టర్

మిగతా 2లో..








## పంట రుణాలు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలి

- గృహ,విద్య రుణాల యూనిట్ల లక్ష్యాలను 50% పూర్తి చేయాలి
- సూక్ష్మ తరహా యూనిట్ల గ్రౌండింగ్‌కు శిబిరాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

నల్గొండ జిల్లా పూర్తిగా వ్యవసాయం పైన ఆధారపడినందున బ్యాంకర్లు పంట రుణాల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. ప్రత్యేకించి ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంట రుణాలన్నింటిని నవంబర్ 5 నాటికి నూటికి నూరు శాతం ఇవ్వాలని చెప్పారు.అలాగే వార్షిక పంట రుణాలలో సైతం 50 శాతం లక్ష్యాలను సాధించాలని చెప్పారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత రంగంలోకి వచ్చే గృహ నిర్మాణ, విద్యా రుణాల గ్రౌండింగ్ లక్ష్యాలను 50 % పూర్తి చేయాలని అన్నారు.అలాగే సూక్ష్మ తరహా రుణాల లో భాగంగా కనీస యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు 3 ప్రత్యేక శిబిరాలను

మిగతా 2లో..

## నల్లగొండ బాగుండాలంటే మూసి ప్రక్షాళన జరగాల్సిందే

### కేటీఆర్ చేస్తున్న విమర్శలు మానుకోవాలి

- ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం
- బిఆర్ఎస్ చేస్తే సుందరీ కరణ కాంగ్రెస్ చేస్తే.. దోచుకోవడమా..?
- జిల్లా ప్రజలు ప్రతిపక్షాల తీరును ఎండగట్టాలి
- శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



ప్రజా జోతి ప్రతినిధి/నల్గొండ

మూసి ప్రక్షాళన చేయకపోతే ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తీవ్ర నష్టం జరుగుతుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన పై బిఆర్ఎస్, బిజెపి తీరుపై మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తే సుందరీకరణ కాంగ్రెస్ పార్టీ చేస్తే దోచుకోవడమా అని కేటీఆర్ ను విమర్శించారు. మంచిని స్వాగతించాలని చెడును విమర్శించాలి కానీ పొద్దున లేస్తే తిట్టడమే పనిగా పెట్టుకోవడం వల్ల విశ్వాసతను కూలిపోతారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మూసీ ప్రక్షాళన నిర్ణయం చాలా అభినందనీయమని స్వాగతిస్తున్నానని తెలిపారు.వాజ్ పాయ్ ప్రభుత్వం హయాం లోనే నదుల ప్రక్షాళన కు అడుగు పడిందని పేర్కొన్నారు.కేసిఆర్ కూడా రివర్

మిగతా 2లో..

## చివరి గింజవరకు ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది

- పంటకు గిట్టుబాటు ధర తోపాటు,బోనస్ అందించడమే తమ ధ్యేయం
- మిర్యాలగూడ ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలకు ఇంకా ధాన్యం రాలేదు
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- అపోహలు నమ్మి ఆగం కావద్దంటూ హితవు
- ఎమ్మెల్యే బిఎల్ఆర్‌తో కలిసి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మిర్యాలగూడ, అక్టోబర్ 18,( ప్రజాజ్యోతి ): చివరి గింజ వరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం అయన మిర్యాలగూడ పట్టణం సమీపంలోని అవంతిపురం మార్కెట్ యార్డ్ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా నల్గొండ జిల్లాలో

మిగతా 3లో..



## బుల్డోజర్ ప్రభుత్వంపై ప్రజలు త్వరలో తిరుగుబాటు

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి.

రాజాపేట, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నా ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ, రైతులను మోసం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. రాజపేటలో మాజీ జెడ్పిటిసి సభ్యులు

మిగతా 2లో..



## దాడులు చేయడం కాదు.. అభివృద్ధిలో పోటీపడు

- కాంగ్రెస్ ఎజెండా దాడులు, దౌర్జన్యం చేయడమేనా..?
- కెసిఆర్ పాలనలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ
- కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యేకు తొత్తులుగా మారిన పోలీసులు
- అభివృద్ధి కాదు బీఆర్ఎస్ లేకుండా పోవడమే ఎమ్మెల్యే లక్ష్యం
- కార్యకర్తలపై దాడులు జరిగితే తగిన మూల్యం చెల్లించక తప్పదు
- ఎమ్మెల్యే వీరేశంపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఫైర్

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేయడం కాదు కెసిఆర్ చేసిన అభివృద్ధితో పోటీ పడాలని ఎమ్మెల్యే వీరేశానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సవాలు విసిరారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి

మిగతా 2లో..



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు శనివారం ప్రారంభించాలి

మొదటిపేజీ తరువాయి..

తేజస్ నంద్ లాల్ పవార్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి వెబేక్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టుకుని రావాలని,తేమ శాతం 17 ఉండేటట్లు చూడాలని,తాలు లేకుండా చూసుకోవాలని,సన్న వడ్లు,దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని,కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని,వర్షా కాలం అయినందున ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని,ధాన్యం తూకం వేయడానికి వేయింగ్ మిషన్,గన్ని సంచులు,తదితర ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ధాన్యం ను శుభ్రం చేసుకొని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ రైతుకు టోకెన్ జారీ చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ప్రతీ సంచి పై సెంటర్ నెంబర్,జిల్లా కోడ్ ను వేయాలని తెలిపారు. రాత్రి పూట ధాన్యం నిల్వ ఉన్నచోట పోలీస్ బందోబస్త్ నిర్వహించాలని,హుజూర్నగర్,కోదాడ నియోజకవర్గంలలో నందు అంతరాష్ట్ర చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని రెవిన్యూ అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ వెబెక్స్ సమావేశంలో డి.ఆర్.డి.ఏ పి.డి వి.వి అప్పారావు,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి పద్మ,జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వరావు,జిల్లా మార్కెటింగ్ ఏడి తదితరులు పాల్గొన్నారు.

### బుల్డోజర్ ప్రభుత్వంపై ప్రజలు

## త్వరలో తిరుగుబాటు

మొదటిపేజీ తరువాయి..

చామకూర గోపాల్ గౌడ్ కూతురి నిశ్చితార్థ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలపై రైతులపై మహిళలపై కపట ప్రేమలు చూపుతూ ఎన్నికల హామీలు నెరవేర్చకుండా పది నెలలపాటు సమయాన్ని వృధా చేశాడని రేవంత్ రెడ్డిని విమర్శించారు. హైడ్రా పేరుతో అరాచకం చేస్తున్నారని మండిపడ్డారు. బతుకమ్మ చీరల పంపిణీ, ఆడపడుచు వివాహానికి తులం బంగారం, పెన్షన్ పెంపు, రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ ,రైతుబంధు లాంటి పథకాలు ఏవి అమలు కావడం లేవని కేవలం మాటలకే పరిమితమైనాయని అన్నారు. మరో 22 లక్షల మంది రైతులకు 16 వేల కోట్ల రూపాయలు రు-ణమాఫీ చేయకుండా కుంటి సాకులు చెబుతూ రైతులను నిండా ముంచాడని సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటుగా విమర్శించారు. ప్రజల పాలన కాదని ప్రజా వంచన పాలనని మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు అయిందని అందుకు రేవంత్ రెడ్డి విధానాలే కారణమన్నారు. తన గురువు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ అమరావతికి రియల్ ఎస్టేట్ వ్యాపారం తరలిపోయే విధంగా రేవంత్ రెడ్డి విధానాలు ఉన్నాయన్నారు.

పది నెలల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈసడించుకుంటున్నారని ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ ప్రభుత్వంపై కూడా ప్రజల నుండి వ్యతిరేకత రాలేదని ఆయన వివరించారు. అన్ని వర్గాల ప్రజలను వంచన చేస్తూ రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాం రెడ్డి, రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మండల పార్టీ జనరల్ సెక్రటరీ బోగ హరినాథ్, గుంటి కృష్ణ, గుర్రం నరసింహులు, పల్లె నర్సింలు, బూర్గు నర్సిరెడ్డి, రామిండ్ల నరేందర్, బోనాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



### నల్లగొండ బాగుండాలంటే

## మూసి ప్రక్షాళన జరగాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఫ్రంట్ పేరుతో ప్రణాళిక తీసుక వచ్చారని, గత ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితం అయ్యాయి అని,మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల కోసం నందనవనం లో గతం లోనే వేయికి పైగా ఇళ్లు నిర్మించి ఇచ్చారని తెలిపారు. ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా ఏదో చేస్తున్నట్టు వ్యతిరేక ప్రచారం చేయడం కరెక్ట్ కాదని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రైతులు వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని, ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. అన్నింటికీ రాజకీయ కోణం లో విమర్శించడం సమంజసం కాదనీ,ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు ప్రతిపక్షాల తీరును ఎండగట్టాలని,అవసరమైతే మూసీ ప్రక్షాళన కోసం ఉద్యమానికి దిగాలి అని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పర్మిషన్లు ఇచ్చి వాటి కనుగుణంగా రోడ్లు మురికి కాలువలు వేయకపోవడంతో వర్షాలు వచ్చినప్పుడు వరదలు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. అనుమతులు ఇచ్చేటప్పుడే ఎఫ్ టి ఎల్ ప్రాంతంలో అభ్యంతరం తెలిపితే ఇప్పుడు కూల్చాల్సిన పరిస్థితి ఉండేది కాదన్నారు. గత ప్రభుత్వాలు చేసిన వాటిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తుందని తప్ప కొత్తగా ఏమి చేపట్టడం లేదని అన్నారు. గత ప్రభుత్వం రైతు రు-ణమాఫీ 10 సంవత్సరాల కాలంలో పూర్తిగా మాఫీ చేయలేకపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలల కాకముందే రైతు రుణమాఫీ చేసిందని మిగిలిన రైతులకు కూడా త్వరలో మాఫీ చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ ఇచ్చిన హామీలను అంచలంచలుగా నెరవేరుస్తున్నారని తెలిపారు. విమర్శించే ప్రతిపక్షాలు ఆలోచించి మాట్లాడాలన్నారు.

## దాడులు చేయడం కాదు.. అభివృద్ధిలో పోటీపడు

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గంలో ప్రజా పాలన కాకుండా రౌడీ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. అభివృద్ధి చేయకుండా దాడులు, దౌర్జన్యాలు చేయడమే ఎజెండగా పెట్టుకున్నారని అన్నారు. 6 మండలాలలో రోజు ఏదో ఒక మండలంలో బి.ఆర్.ఎస్. పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఇప్పటివరకు 6వేల మంది కార్యకర్తలపై దాడులు చేసి కేసులు పెట్టారని తెలిపారు. కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో ఎన్నికల ఫలితాలు రాగానే టిఆర్ఎస్ కార్యకర్త పోకల సైదులు అనే యువకుడిని కర్రలతో దాడి చేసి చెట్టుకు కట్టేసి కొట్టడం జరిగిందన్నారు. ఈ విషయంపై స్టేషన్లో ఫిర్యాదు చేయగా తిరిగి అతనిపైనే ఎస్సై కేసు పెట్టడం జరిగిందన్నారు. కేతపల్లి మండల కేంద్రంలో దసరా పండుగ రోజు ముగ్గురు వ్యక్తులు ఇంటి ముందు కూర్చొని ఉండగా 14 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కావాలని వాళ్లపై రాడ్లు,కర్రలతో దాడి చేసి తలలు పగిలే విధంగా కొట్టారని అన్నారు. నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో ప్రైవేట్ స్థలంలో 15 సంవత్సరాల క్రితం బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయాన్ని వారి సొంత స్థలంలో నిర్మాణం చేసుకుంటే ఆ స్థలం ప్రభుత్వ స్థలంలో ఉందని రాత్రికి రాత్రే పార్టీ కార్యాలయాన్ని కూల్చివేసి అదే చోట కావాలని బొడ్రాయిని పెట్టడం జరిగిందన్నారు. కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో గుండెగోని రాములు మాజీ ఎంపీటీసీ, తను ఇంట్లో పని చేసుకుంటూ ఉండగా కావాలని ఇంట్లోకి చొరబడి కళ్ళలో కారం చల్లి అతనిని తీవ్రంగా కొట్టి గాయపరచారని ఆరోపించారు. దుగనెల్లి గ్రామంలో దసరా పండుగ రోజు తన ఇంటి ముందు బాణాసంచా కాల్చుతుండగా కావాలని కొంతమంది కాంగ్రెస్ వ్యక్తులు అతనిపై గొడవకు వెళ్లి వాళ్ళని కొట్టి వాళ్లపై కేసు పెట్టారన్నారు. పోలీసులు ఎమ్మెల్యే తొత్తులుగా మారి దెబ్బలు తిన్న వారిపైనే కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. టిఆర్ఎస్ కార్యకర్తలను,



నాయకులను పోలీస్ స్టేషన్ గేటు కూడా దాటనియడం లేదని ఆరోపించారు. కెసిఆర్ పాలనలో ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ కొనసాగిందని ఇప్పుడు పోలీసులు విచక్షణ రహితంగా కొడుతూ బండబూతులు తిడుతున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలకు పై గాని నాయకులపై గాని దాడులకు దిగితే సహించేది లేదన్నారు. రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి నోటి దురుసుతో ప్రజలను భయపెడుతూ హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని నియోజకవర్గంలో కూడా అదే జరుగుతుందన్నారు. ఒక ఎమ్మెల్యేగా వీలైతే మేము చేసిన అభివృద్ధి పనులు మీరు 50% చేసి చూపించాలే కాని ఈ చిల్లర కార్యక్రమాలు నిత్యం గొడవలు పెడుతూ కార్యకర్తలను ఇబ్బంది పెడుతూ కాలం గడిపే ప్రయత్నం చెయ్యకు మీ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన సమయంలో పది నెలలు గడిచిపోయింది ఇప్పటివరకు ఏ ఒక్క చోట కూడా అభివృద్ధి పని జరగలేదన్నారు. జిల్లా ఎస్పీ నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని పోలీస్ స్టేషన్లో కేసులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించాలన్నారు.

## పంట రుణాలు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించాల్సిందిగా బ్యాంకర్లతో కోరారు. ఐకెపి, మెప్మా ద్వారా అమలు చేసే బ్యాంకు రుణాలకు సంబంధించి జాబితాను రూపొందించి సంబంధిత బ్యాంకులకు తక్షణమే పంపించడం ద్వారా లబ్ధిదారులకు బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే యూనిట్లలో సైతం 50% యూనిట్లు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ శాఖల ద్వారా బ్యాంకుల సహకారంతో అమలు చేసే యూనిట్లను జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ఎస్సి,ఎస్టీ తదితర యూనిట్లను వచ్చే బ్యాంకర్ల సమావేశం నాటికి అన్ని యూనిట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇకపై నిర్వహించే బ్యాంకర్ల కమిటీ సమావేశానికి తప్పనిసరిగా ఆయా బ్యాంకుల నియంత్రణ అధికారులు మాత్రమే హాజరయ్యేలా చూడాలని ఆయన కోరారు. వ్యవసాయ పంట రుణాలతో పాటు, ఆర్థిక చేయూత యూనిట్లు, తదితర యూనిట్లు అమలు చేయడంలో ట్యాంకర్లు చొరవ చూపాలని ఆయన తెలిపారు. పంట రుణాల తోపాటు,బ్యాంకర్లు రుణాల రెన్యూవల్ పై దృష్టి సారించాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, ఎల్ డి ఎం శ్రామిక్, ఆర్బిఐ ఎజిఎం పృథ్వి,నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏజీఎం విజయభాస్కర్, ఇతర బ్యాంకు నియంత్రణ అధికారులు, జిల్లా పరిశ్రమల శాఖ జె డి జి.కోటేశ్వర రావ్,వ్యవసాయ శాఖ జె.డి శ్రవణ్,ఇంచార్జ్ డిటీడీవో రాజ్ కుమార్,ఎస్ సి కార్పొరేషన్ ఈ డి ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రెట్కతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**-ఆర్డీఓ శ్రీనివాసులు**

**-పిఎసిఎస్ ఆద్వర్యం లో దాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభం**

హుజూర్ నగర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో శ్రీనివాసులు ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యమును ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గ్రేడ్ ఏ వన్ ధాన్యానికి 23 20 సాధారణ ధాన్యానికి 23 20 మద్దతు ధర తోపాటు సన్నఒడ్ల కు రూ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు దళాలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్



మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఇన్చార్జి తాసిల్దార్ కే నాగేందర్ సివిల్ సప్లై డిటి రాజశేఖర్ సీఈవో పులిచింతల నరేందర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్లు దేవరం మల్లేశ్వరి రాయల వెంకటేశ్వర్లు గోసుల శ్రీనివాసు లచ్చిరాం నాయక్ మున్సిపల్ కౌన్సిలర్లు జక్కుల వీరయ్య జక్కుల శంభయ్య నాయకులు జక్కుల మల్లయ్య రైతులు మార్కెట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ లో నూతన గోదాం ను నిర్మించాలి

-మంత్రికి వినతి పత్రం అందజేసిన హమాలీ కార్మికులు

హుజూర్ నగర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)

పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలకు సేవలందించిన గోదాం ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో దానిని తొలగించి ఆ స్థలం లో నూతన గోదామును నిర్మాణం చేపట్టాలని ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము ఆధ్వర్యంలోహుజూర్ నగర్ సివిల్ సప్లై గోడౌన్ హమాలీ కార్మికులు శుక్రవారం రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా



కలిసి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా చింతకాయల రాము మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ ను పాత గోదాం స్థలంలో కొత్త గోదాంని నిర్మించాలని కోరగా మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించారని త్వరలోనే తమరి కోరిక మేరకు నూతన గోదామును ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారని, అలాగే హమాలీ కార్మికులకు ప్రభుత్వ%శ% అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తమకు మంత్రి ఉత్తమ్ భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షులు తోట లక్ష్మయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, తోట ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి.. 40 గొర్రెలు మృతి

నేరేడుచర్ల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):

పిడుగుపాటికి 40 గొర్రెలు మృతి చెందిన విషాద ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం బోడలదిన్న గ్రామంలో శు



క్రవారం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన గొర్ల కాపర్లు ఇరువురు కలిసి మేపుతుండగా పిడుగుపడి మల్లెపూల లింగయ్యకు 60 ఉండగా ముప్పై గొర్రెలు యాలకాని ఆంజనేయులుకు 240 ఉండగా పది గొర్రెలు మృతి చెందినట్లు తెలిపారు. మాకు గొర్రెలె జీవన ఆధారమని,మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వాపోతున్నారు.

## వైభవంగా 100వ గీత జ్ఞాన యజ్ఞం

నాంపల్లి,అక్టోబర్,18(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రీ లక్ష్మీ రామకోటి గీత జ్ఞాన100 వ యజ్ఞం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్దిరెడ్డి అనంతరెడ్డి– అనిత దంపతులు అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురూజీలు దయానంద స్వామి, సతీమణి రాధనంద



తోపాటు పలు గురూజీలకు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గీత యజ్ఞం కమిటీ సభ్యులు సంగేపు పరంధాములు, కామరపోయిన ఈశ్వరయ్య, పరంధాములు, కామిశెట్టి శ్రీకాంత్,కైలాసమ్మ,ఏరెడ్ల నర్సిరెడ్డి, మనోహరమ్మ, అంబల్ల చెన్నయ్య, భక్తులు మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి,సింగరపు గిరి, పూల శ్రీను,తిరుమణి శేఖర్, పూల చక్రి,పూల శ్రీను,ఛత్రపతి, బిక్షమయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### చివరి గింజవరకు ప్రభుత్వమే ధాన్యాన్ని

## కొనుగోలు చేస్తుంది

మొదటిపేజీ తరువాయి..

ధాన్యం సేకరణ జరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా (375)కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కు చర్యలు తీసుకొన్నామన్నారు. ఇప్పటివరకు (185 )కేంద్రాలను ప్రారంభించామని, 1,2 రోజుల్లో మిగిలిన కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు .గత సంవత్సరం వానకాలం ధాన్యం కొనుగోలుకు అక్టోబర్ 18 న మొదటి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించగా, ఈ సంవత్సరం అక్టోబర్ 5వ తారీకునే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సిద్ధంగా ఉన్నామన్నారు.ప్రత్యేకించి మిర్యాలగూడ ప్రాంతంలో( 74) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతో సాధ్యమైనంతవరకు ప్రతి గ్రామానికి ఒక కొనుగోలు కేంద్రం చొప్పున ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ధాన్యం పండించిన రైతులు ఎట్టి పరిస్థితులలో తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ -ఎ కు క్వింటాలుకు 2,320 రూపాయలు ,సాధారణ రకానికి 2300 రూపాయలు పొందవచ్చని, అంతేగాక సన్నధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనస్ పొందవచ్చు అని ఆయన పునరుద్ఘాటించాడు.రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా తీసుకురావాలని, తేమ 17 శాతం కన్నా తక్కువగా ఉండాలని ,మట్టి పెల్లలు, రాళ్లు ఒక శాతం దాటవద్దని, తాలు మూడు శాతం దాటకూడదని, రంగు మారిన ధాన్యం , మొలకెత్తినది 5 శాతం దాటకూడదని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కన్నా మిల్లర్ల వద్ద ఎక్కువ ధరకు దాన్యం కొంటె అక్కడ అమ్ముకున్నా ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదని, అయితే ధాన్యం విషయంలో రైతులకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడిన,లేదా సందేహాలను తలెత్తిన ప్రభుత్వ అధికారులనుసంప్రదించవచ్చని ఆయన తెలిపారు .దీని కోసం ప్రత్యేకంగా నల్గొండలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని 9963407064 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. ప్రత్యేకించి మిర్యాలగూడ ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలకు ఇంకా ధాన్యం రాలేదని, దీపావళికి ధాన్యం వస్తుందని, అయినప్పటికీ తాము ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందే ప్రారంభించి ధాన్యం కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ వెల్లడించారు. సన్నధాన్యానికి, దొడ్డుధాన్యానికి వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు, మిల్లర్లు, ప్రభుత్వం సమన్వయంతో ముందుకువెళు తున్నదని ,రైతులు ఈ విషయాన్ని గమనించాల ని, తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు వస్తున్న వార్తలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఐకెపి, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించిందని, ప్రభుత్వం, మిల్లర్లు, అధికారులు సమన్వయంతో ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నారని, తేమశాతం 17 కి మించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందని, తాను ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నానని,





ఎలాగైనా రైతులకు మేలు జరగాలన్నదే తమ ఉద్దేశం అని, ఎక్కడైనా రైతులకు సమస్యలు వస్తే పరిష్కరించేందుకు మిర్యాలగూడ ఏరియాలో నాలుగు ప్రధానరహదారులుంటే నలుగురు వ్యవసాయ అధికారులను ఏర్పాటు చేసి రైతులకు ఎక్కడైనా సమస్యలు వస్తే పరిష్కరిస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ కొనుగోలు కేంద్రాలకు ఇంకా ధాన్యం రాలేదని, మిర్యాలగూడ లో 86 రైస్ మిల్లులు ఉన్నాయని, ఇప్పటివరకు ఒక్క ధాన్యం వాహనం సైతం మిల్లులకు రాలేదని, కొందరు సృష్టించే వదంతులను నమ్మవద్దని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, పలు శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పాశం నరసయ్య మరణం పార్టీకి తీరం లోటు

– సిపిఐయం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాశం నరసయ్య మరణం పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం నరసయ్య అంతిమయాత్రలో పాల్గొని మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియని దుస్థితిలో నరసయ్య తన జీవితాంతం ఎర్రజెండా నీడలో ఉన్నారని, పార్టీ కొరకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.ఈప్రాంతంలోనే కాక హుజూర్నగర్ నియోజకవర్గంలో పార్టీలో నరసయ్య తెలియని వారు లేరన్నారు. నరసయ్య ఎంపీటీసీగా ఉన్న కాలంలో పేదలకు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, అంతర్గత రహదారుల కొరకు పనిచేసిన నేత అన్నారు. ఆయన ఆదర్శాన్ని నేటి యువత రాజ్యాంగ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారం పాండు పారేపల్లి శేఖర్ రావు జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, కందగట్ల అనంత ప్రకాష్, దుగ్గి బ్రహ్మం వట్టేపు సైదులు,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మకొమ్మయోన,రేపాకుల మురళి,జక్కుల వెంకటేశ్వర్లు,తురక వీరయ్య,పాశం వెంకటనారాయణ రేపాకుల వీరస్వామి,కౌన్సిలర్ త్రివేణి, సింగిల్ విండో డైరెక్టర్ ఇందిరా లక్ష్మి, ఎలక సోమయ్య గౌడ్, తంగెళ్ళ వెంకటచంద్ర, రాచమల్ల రామస్వామి,తంగెళ్ళ గోపరాజు, పారేపల్లి శ్రీను,దుగ్గి వేణు, బద్దుల సైదులు,చీకూరి తిరుపయ్య,సిద్దల వెంకటయ్య,మదూరి నరసింహచారి, గుండు సైదులు,వట్టికూటి నాగేశ్వరరావు,కాసాని వీరస్వామి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య, జక్కుల మల్లయ్య, జాల గురవయ్య కౌన్సిలర్ జక్కుల వీరయ్య మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా సంస్థల వద్ద బస్సులు ఆపాలంటూ డి ఎం కి వినతి చేసిన ఎస్ ఎఫ్ ఐ నాయకులు

మిర్యాలగూడ, అక్టోబర్ 18,( ప్రజాజ్యోతి ):
విద్యార్థుల ఇబ్బందులు తొలగించేందుకు విద్యాసంస్థల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలంటూ శుక్రవారం ఎస్ ఎఫ్ ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డిపో మేనేజర్ కి వినతి పత్రం




అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు జగన్ నాయక్,కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల లకు వేలాది మంది విద్యార్థులు మారు మూల గ్రామాల నుండి వచ్చి చదువుతున్నారని,వారు సమయానికి స్కూల్ కు రావడానికి పోవడానికి వెళ్ళే సమయానికి బస్ డ్రైవర్ లు బస్ అపకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులు తొలగించేందుకు విద్యాసంస్థల వద్ద బస్సులు ఆపాలని కోరారు. అదేవిధంగా అవంతీపురం బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు కళాశాలకు రావాలంటే బస్ డ్రైవర్ లు బస్సులు అపట్లేదని కావున తక్షణమే బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, సూర్య,అఖిల్ ,కిరణ్,న్యూమాన్ నగేష్ ఉపేందర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సింగిల్ విండో చైర్మన్ రంగ సంపత్హా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి

రామన్నపేట అక్టోబర్ 18 ప్రజా జ్యోతి.
రామన్నపేట పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ సింగల్ విండో చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగ సంపత్ గుప్త చిత్రపటానికి పూలమాల






వేసి శ్రద్ధాంజలి ఘటించారు.హో వైశ్య సంఘ మండల నాయకులు మాట్లాడుతూ మంచినాయకున్ని కోల్పోయమని అన్నారు అయనకుటుంబానికభగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని రంగా సంపత్హాత్మకు శాంతి కలగాలని అయన లేని లోటును ఎవరు తీర్చలేరని పలువురు అన్నారు.ఈ కార్యక్రమంలోహా కొంపెల్లి విజయానందం, హోగిపర్తి సుభాష్,కొంపెల్లి సురేష్, తమ్మిశెట్టిహాంజయ్య, కొంపెల్లి సత్తయ్య, వెంకన్న,నరసయ్య,హోప్పు ప్రకాష్,,రామిని అంజయ్య, కొత్త మాస కృష్ణమూర్తి,నవీన్, శ్రీనివాస్, తమ్మిశెట్టి సందీప్ , హోరిడి వైట్, కామిశెట్టి రాధా కిషన్,కోట సుధాకర్, కుమ్ము శేఖర్,తడక మల్ల వేణు, తాడిశెట్టి బాలరాజు,రామాంజనేయులు,హోపప్పు శ్రీను, గంగాపురం యాదయ్య, మోటి అంజయ్య, ఆ కవరపు శ్రీనివాస్కా,దామునురి రాములు, మత్స్యగిరి,సత్తయ్య, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అద్దెభవనాల్లో నడుస్తున్న గురుకులాలకు తక్షణమే అద్దె చెల్లింపులు చేయాలి

### ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూ ఉన్న గురుకులాలు సమస్యలు విస్మరించడం సరికాదు

### తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోని సమస్య పరిష్కారం చేయాలి

### ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ డిమాండ్

కొండమల్లేపల్లి,అక్టోబర్ 18 ,ప్రజా జ్యోతి:
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్,బుడిగ వెంకటేష్ దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్య కార్యకర్తలు సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు ప్రారంభమవుతున్న విద్యాసంస్థలలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలును యాజమానులు తాళ్లం తీయడం లేదు. గత 12 నెలలు నుండి తమకు అద్దె చెల్లించడం లేదని అద్దె చెల్లించకపోవడంతో తాము చేసేది ఎమిలేక మూసివేస్తున్నామని ప్రకటిస్తున్నారు. విద్యాసంస్థకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్స్ అంతా బయటే ఉన్నారని అధికారులు మాట్లడుతున్న తాళ్లలు తీయడం లేదని ,తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు యాజమాన్యాలు తాళాలు వేశారు. సుమారు 9 నెలలుగా ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ భవనాల యజమానులు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టళ్లకు తాళాలు వేశారు. దీంతో దసరా సెలవుల అనంతరం పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తుంగతుర్తి, బెల్లంపల్లి, తాండూరు, వరంగల్, భూపాలపల్లి, హుజూ-ర్నగర్,తొర్రూర్, భువనగిరిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లకు భవన యజమానులు తాళాలు వేశారు.ఒక్కప్రక్క ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూనే ఉన్న గురుకులాలు సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న




నేపథ్యంలో తాళాలు వేయడం తో మరింత సమస్యలు తీవ్రతరం అవుతాయని తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.
ఈ కార్యక్రమం లో ఎస్.ఎఫ్.ఐ డివిజన్ నాయకులు నేర్లపల్లి జై చరణ్ ,జల్లెల ఇద్దిరాములు, పోట్ల రాకేష్,మంజుల, నేనావత్ సరస్వతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ పై చర్యలు తీసుకోండి

### కోర్టు పరిధిలో ఉన్న ఇంటి నెంబర్ మార్చాడని ఫిర్యాదు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి) :
సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామం పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ పై చర్యలు తీసుకోవాలని జనగామ గ్రామానికి చెందిన గజవెల్లి చంద్రయ్య ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ తన ఇంటి నెంబర్ 3-93, అసెస్మెంట్ నెంబర్ 334, 2017 సంవత్సరం లో నా పేరును గ్రామపంచాయతీలో నమోదు చేసినట్లు తెలిపారు. అప్పటినుంచి ఇంటి ట్యాక్స్ ఎప్పటికప్పుడు చెల్లిస్తూ వస్తున్నానని గజవెల్లి చంద్రయ్య వివరించారు. నా పేరున ఉన్న ఇంటిని తనకు తెలియకుండా ఆన్లైన్ లైన్ లో ఇంటి నెంబరు పేరు ను పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ మార్చాడని ఆరోపించారు. తన తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఇంటి ఆస్తిని నలుగురం అన్నదమ్ములము కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో రెండు లక్షల 80 వేల రూపాయలకు ఖరీదు చేసి 2012 లో తాను కొనుగోలు చేసినట్టు తెలిపారు. తన తల్లితో తప్పుడు ఫిర్యాదు చేసిన కారణంగా అన్నదమ్ముల గొడవల వల్ల ఆస్తి పై కోర్టులో కేసు నడుస్తున్నదన్నారు. కోర్టు కేసులో ఉండగానే తన పేరున గ్రామపంచాయతీలో ఉన్న ఇంటిని నెంబర్ ను కార్యదర్శి మార్చాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. గత ఆగస్టు నెలలో ఇదే విషయమై చౌటుప్పల్ ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఇంటి యజమానికి తెలియకుండా ఇంటి నెంబర్లను మారుస్తూ ఆస్తులను ఇతరుల పేరుపై మార్చేస్తున్న కొర్ర కిషన్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని గజవెల్లి చంద్రయ్య ఎంపీడీవోను కోరారు.

ఇంచార్జ్ ఎంపీడీవో నరసింహారావు వివరణ

మండలంలోని జనగామ గ్రామం నుంచి గజవల్లి చంద్రయ్య అనే వ్యక్తి పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ పై ఫిర్యాదు చేసిన మాట వాస్తవమైన అన్నారు. పంచాయతీ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించాక చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వివరించారు. ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ నీ వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులో లేడు.

## భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో శ్రీనివాసులు

### ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌస్ భూ నిర్వాసితులతో సమావేశం

చింతలపాలెం అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :-
ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌస్ నిర్మాణానికి వెల్లటూరు భూ నిర్వాసితులు అనుకూలంగా ఉన్నారని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో పాత వెల్లటూరు వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌస్ నిర్మాణం లో భాగంగా వెల్లటూరు రైతులతో మండల కేంద్రంలోని రైతువేదిక లో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపు హౌజ్ నిర్మాణానికి అవసరమయ్యే 68.28 ఎకరాల తో పాటు దానికి అనుబంధంగా ఉన్న సుమారు 20 ఎకరాల భూమిని కూడా భూసేకరణ లో తీసుకోవాలని వెల్లటూరు రైతులు కోరారని, దానికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించామని తెలిపారు. అదేవిధంగా పైపులైన్ వెంబడి రోడ్డు నిర్మిస్తారని రైతులు అపోహ పడుతున్నారని, అలాంటి ఆలోచన లేదని అన్నారు. భూ సేకరణలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మార్కెట్ రేటు ప్రకారం ఎకరాకు 40 లక్షలకు తగ్గకుండా భూ పరిహారం అందించాలని ఆర్డీవో శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు. కాగా పైపులైన్ మార్గం వెళ్ళే రైతులు తమ భూభాగం నుండి లిఫ్ట్ పైపులు వద్దని గతంలో కూడా ఇలాగే లిస్టు పైపుల వల్ల పంటలు దెబ్బతిన్నాయని నిరసన వ్యక్తం చేసి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## మూడవరోజు కొనసాగుతున్న గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ

తుర్కపల్లి మండలం, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)
తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు మూడవరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ ఇంజనీర్



కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు శుక్రవారం ఎలక్ట్రికల్స్, సింగిల్ ఫేస్, త్రి ఫేస్, మోటార్ల రిపేర్లు, ప్యానెల్ బోర్డు గురించి శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏఈఈ అనంతరెడ్డి, మిషన్ భగీరథ హెల్పర్స్ కనక శ్రీనివాస్ కొండం నరసింహులు సున్నాయిల సత్తయ్య చిలుక అంజయ్య మండలంలోని అన్ని గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## మంచినీటి సహాయకులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

పెన్ పహాడ్ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):
మండలం పరిధిలోని 29 గ్రామ పంచాయతీలలో మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా





శుక్రవారం చివరి రోజు కార్యక్రమంలోమంచినీటి నాణ్యత, క్లోరినేషన్ అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి కార్యక్రమానికి హాజరైన గ్రామ మంచినీటి సహాయకులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వరరావు, ఏఈఈ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొండ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :
తిరుమలగిరి మండలం పరిధిలోని తొండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహాలక్ష్మి సంఘ బంధం ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంల నాగరాజు సీసీ ఇద్దయ్య మహాలక్ష్మి సంఘ బంధం సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకుడు తెరాటి వెంకన్న గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థుల కు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)
గుండాల మండలం పాచిల్ల గ్రామము లోని మోడల్ హైస్కూల్ ను



జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్కూల్ లో చదువుతున్న బైపిసి,సిఇసి మొదటి సంవత్సరం చదువుచున విద్యార్థి,విద్యార్థులతో కలెక్టర్ ముఖముఖంగా ముచ్చటించారు.సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థుల లకు హితవు పలికారు.మోడల్ స్కూల్ లో చదువుకునే విద్యార్థుల యొక్క హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం మెరిట్ మార్కులు



సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిమౌళిక వసతులు కల్పించాలన్నారు , పాఠశాల లలో ఏమి అయినా పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో గుండాల తహసిల్దార్, జలకుమారి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట శ్రీ సంకల్ప సిద్ది వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్.

రాజాపేట, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)
రాజాపేట మండలంలోని రేణిగుంట గ్రామ శివారులో వేలసి ఉన్న కోరిన కోరికలు తీర్చే శ్రీ సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి యువజన విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్ శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని శ్రీ స్వామి వారి శుక్రవారం అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి మూలమూర్తికి పంచామృతాలతో వేదమంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు చైర్మన్ కుంభాల ఎల్లారెడ్డి మాట్లాడుతూ శ్రీ స్వామివారికి ప్రతి శనివారం కరెన్సీ నోట్లతో దండను శ్రీ స్వామివారికి భక్తులు సమర్పణ చేయడం జరుగుతుందని సమర్పణ చేసిన కరెన్సీ దండను వారం రోజుల తర్వాత శ్రీ స్వామి వారి మెడలో నుంచి తీసి వచ్చిన భక్తులకు కరెన్సీ నోట్లను ఒకటి సమర్పణ చేయడం జరుగుతుందని ఇలా తీసుకున్న కరెన్సీని భక్తులు వారి ఇంట్లో పూజా మందిరంలో పెట్టుకోవడం వల్ల వారు కోరుకున్న కోరికలు సిద్ధిస్తున్నాయని నెరవేరుతాయని తెలిపారు ఈ సందర్భంగా వారు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ ను శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ స్వామివారికి సమర్పించిన కరెన్సీ దండ నుండి కరెన్సీ నోటును వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ సంకల్ప సిద్ధి




వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విపక్షనేతగా కెసిఆర్ వైఫల్యం

### కనీస మర్యాద పాటించడంలో విఫలం

### అధికారం లేకపోతే బయటకు రాని వైనం

హైదరాబాద్: కెసిఆర్ తీరు ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజల్లోకి రావడం లేదు. అంతా కొడుకు, అల్లుడు చూసుకుంటున్నారు. అధికారం కోల్పోవడంతో ఇక ప్రజలతో తనకేమి పని అన్న ధోరణిలో ఉన్నట్లుగా ఉన్నారు. బిఆర్ఎస్ కూడా విమర్శలే లక్ష్యంగా పని చేస్తోంది. తమ హయాంలో భ్రష్టు పట్టించిన అంశాలకు సమాధానాలు చెప్పడం లేదు. వారసత్వంగా అందించిన సమస్యలపైనా చర్చించడం లేదు. ప్రతిరోజూ కెటిఆర్, హరీష్ రావులు అనేక సమస్యలు ప్రస్తావిస్తూ దాడి చేస్తున్నారు. ఇవన్నీ పదేళ్లుగా తమ హయాలంలో ఉన్నవే అని గుర్తించ లేక కాదు. తప్పులను రేవంత్ ఖాతాలో వేయాలన్న దుర్బుద్ధి తప్ప మరోటి కాదు. అదే సమయంలో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో కెసిఆర్ విశ్రాంతి కొనసాగిస్తున్నారు. తొలినాళ్లలో ప్రగతి భవన్‌లో ఒక్కనాడు కూడా సామాన్యుల కు ప్రవేశం లేకుండా చేశారు. అలాంటి కేసిఆర్‌కు ప్రజల మీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకు వచ్చింది. అధికారం పోయిన వెంటనే ఎర్రవెల్లికి బస్సులు వేసుకుని సామాన్యులు తమకుతాముగా పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిని సాదరంగా ఆహ్వానించి భోజనాలు పెట్టించారు. ఓటమి చెందినా హుందాగా స్వీకరించలేక పోయారు. పదేండ్ల పాటు తనకు అధికారం చేయడానికి అవకాశం ఇచ్చిన ప్రజలకు కనీసం ధన్యవాదాలు తెలియజేయలేదు. ప్రజాతీర్పును స్వీకరిస్తున్నానని ప్రకటించలేదు. విజయం సాధించిన కాంగ్రెస్‌కు నోటిమాటగా నైనా శుభాకాంక్షలు తెలియజేయలేదు. సాధారణంగా కొత్త ముఖ్యమంత్రి ఎవరైనా దిగిపోతున్న సిఎం శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతారు. ఆ కనీస మర్యాదను కూడా కెసిఆర్ పాటించలేదు. పది నెలలు గడిచినా కెసిఆర్ తను నిర్మించుకున్న సౌథం నుంచి ప్రజల్లోకి రావడం లేదు. ప్రజల సమస్యలను చర్చించడం లేదు. ఫామ్‌హౌస్‌కు బలవంతంగా తీసుకుని వచ్చిన వారిని మాత్రం కేసీఆర్ కలుసుకున్నారు. ఏదేమైనా కేసీఆర్ వ్యవహరించిన తీరు మాత్రం తెలంగాణ ప్రజలను కూడా అవమానించడమే. ప్రజల తీర్పు పట్ల ఆయన అసంతృప్తిగా ఉన్నా...అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకోసం పోరాడే నేతగా నిరూపించుకోవాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. విపక్ష నేతగా తన బాధ్యతను నిర్వహించాలి. మంచి సలహాలు ఇచ్చి తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలి.



## నూతన వధువుకు పుస్తే మట్టేలు అందజేసిన గౌడ సంఘం నాయకుడు

ఆలేరు,అక్టోబర్18 (ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన భీమగొని పోశయ్య గౌడ్ కూతురు భార్గవి



వివాహానికి శ్రీ నూతన గౌడ సంఘం నాయకులు పుస్తే మట్టెలు అందజేశారు. చిన్నతనమునే తల్లిని కోల్పోయి, పేద కుటుంబానికి చెందిన భార్గవి వివాహ విషయము తెలుసుకున్న శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మామిడి రామకృష్ణ స్పందించి శుక్రవారం భార్గవి వివాహానికి విచ్చేసి వధువు మేనమామ గంధ మల్ల రాజు గౌడ్ కు పుస్తే మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి విజయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు మొరిగాడి ఉపేందర్ గౌడ్, అధికార ప్రతినిధి కనకరాజు గౌడ్, ఆర్గనైజర్ చందర్ గౌడ్, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు వట్టిపల్లి రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వరరావు కు జడ్జిగా పదోన్నతి

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)
భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతిపొంది జగిత్యాల జిల్లా మెట్పల్లికి బదిలీ అవుతున్న సందర్భంగా మరియు భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి. మాధవి లత జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శిగా బదిలీ



అవుతున్నందున భువనగిరి బార్ అసోసియేషన్ ఘనంగా న్యాయమూర్తులకు వీడ్కోలు పలుకుతూ సత్కరించి వారు జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాథ్, ఉపాధ్యక్షులు కె.జయ, కార్యదర్శి కృష్ణ మరియు సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు అనంతరం భువనగిరి కోర్టు ఉద్యోగస్తులు కూడా న్యాయమూర్తులను ఘనంగా సత్కరించారు.

## ఆర్థికసాయం చేసినరాజపేట గ్రామపంచాయతీ సిబ్బంది

రాజాపేట, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) రాజపేట గ్రామపంచాయతీ సిబ్బంది ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మెరుగు ఆనందం కుమారుడు మెరుగు శ్రీనివాస్ మృతి చెందగా గ్రామపంచాయతీ సిబ్బంది కలసి 13, 400 అందజేసి సంతాపం తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది దాతృత్వం పట్ల పద్మశాలి 3వ, వాడ అధ్యక్షులు పెంట రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.



## సేద్యానికి సాధ్యంకానీ, సేద్యమయ్యే భూమి వివరాల సర్వే

పెన్ పహాడ్ అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):
సేద్యానికి సాధ్యం కానీ, సేద్యమయ్యే భూమి వివరాల సర్వే గురువారం ధూపహాడ్ గ్రామంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. గురువారం ధూపహాడ్ గ్రామంలో 76వ సర్వే నెంబర్ లో సుమారుగా 100 ఎకరాల భూమిని సర్వే చేశారు. సేద్యములో ఉన్న భూమి ఎంత రాళ్లు గుట్టలుగా ఉన్న



భూమిఎంత అధికారుల సర్వేలో తెలనుంది. వీరికి పట్టా పాస్ పుస్తకాలు ఏ ఆధారాలతో పట్టా చేశారనేది ఈ సర్వేలో తేలనుంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీజ యూనిసా, సర్వేయర్ జెర్రిపోతుల భాస్కర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## 60 క్వింటల్ అక్రమ పి డి యస్ బియ్యం పట్టివేత.. రెండు ట్రాక్టర్లు సీజ్

పాలక వీడు, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి ):
నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ పిడిఎఫ్ బియ్యం పక్కదారి పడితే పీడీ యాక్ట్ లు నమోదు చేయాలనీ , ఎక్కడ కూడా అక్రమాలకు తావు లేకుండా అర్హులైన వారికి పిడిఎఫ్ బియ్యం



అందాలని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశ నిర్దేశం చేశారు. కానీ దానికి విరుద్ధంగా కొంతమంది దళారులు పిడిఎఫ్ బియ్యాన్ని కొని అక్కడక్కడ బస్తాలలో మూటలు కట్టి ఒక స్థావరం చూసుకొని ఆ మూట్టలను అక్కడ దాచిపెట్టి రాష్ట్ర సరిహద్దుల ను దాటిస్తున్నారు. అని తెలుసుకున్న పోలీస్ లు ఆ ముఠాపై నిగాబెట్టి. సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో సుమారు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో గుడుగుంట్ల పాలెం, మూసిగొడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాలకు సంబంధించిన సుమారు 60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రెండు ట్రాక్టర్ల పై తరలిస్తున్న వ్యక్తులను పాలకీడు పోలీస్ స్టేషన్ వారు పట్టుకోవడం జరిగింది. ఇట్టి విషయంపై సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు పాలకీడు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము, అని పాలకీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మీ నరసయ్య వివరణ ఇచ్చారు.

## కమీషన్ల కక్కుర్తి దారుల విమర్శలకు విలువ లేదు : ఎంపి చామల

హైదరాబాద్,అక్టోబర్18 రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే మూసీపై భారాస విష ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం కమీషన్లకు అలవాటు పడినవారు అలానే ఆలోచిస్తున్నారని వ్యాఖ్యానించారు. గాంధీభవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో భారాస రూ. 7లక్షల కోట్ల అప్పు చేసిందని.. ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. మూసీ సుందరీకరణపై వాస్తవాలను కప్పిపుచ్చి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు భారాస నేతలు సమాధానం ఇవ్వడం లేదన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

రాజాపేట అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) రాజాపేట లోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన రాజపేట మండల మాజీ జడ్పిటిసి



చామకూర గోపాల్ గౌడ్ కుమార్తె (భావన-అజయ్ గౌడ్ )నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపేట బి.ఆర్.ఎస్ మండలం అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి , పార్టీ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్కో ఎస్ ఈ గా అయితగోని వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ
నల్లగొండ ట్రాన్స్కో సూపర్డెంట్ ఇంజనీర్ గా (ఎస్ ఈ) అయితగోని వెంకటేశ్వర్లు శుక్రవారం ఎస్ ఈ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ ఈ గా పని చేస్తూ నల్లగొండకు బదిలీపై వచ్చారు. నల్లగొండ ఎస్ ఈ పోస్ట్ ఖాళీగా ఉండడంతో ప్రభుత్వం ఈయనను నల్లగొండకు బదిలీ చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో మెరుగైన నాణ్యతతో కూడిన విద్యుత్తును 24 గంటలు సరఫరా చేయడానికి కృషి చేస్తామన్నారు. అలాగే గృహలక్ష్మి పథకం కింద అర్హులైన అందరికీ జీరో బిల్లులు వచ్చే విధంగా పనిచేస్తామన్నారు. గృహలక్ష్మి పథకం ఇప్పటివరకు వర్తించని అర్హులైన వారు అప్లై చేసుకోవచ్చన్నారు. ఉద్యోగులు వినియోగదారుల సహకారంతో పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

ఆలేరు, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి): 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆలేరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాలు లేనందున, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు బీమా, రైతుబంధు లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పట్టాలు అందజేయాలని వాళ్ళు రెవెన్యూ అధికారులకు వినతులు, విజ్ఞాపన పత్రాలు అందజేసిన వారికి న్యాయం జరగలేదని అన్నారు. ఇప్పటికైనా వారికి పట్టాలు అందజేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయం సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, కొల్లూరు గ్రామ శాఖ నాయకులు ధారా ఉదయ, గిరబోయిన స్వామి, బొడ్డు ఆంజనేయులు, తెడ్డు ఆంజనేయులు, యాద పాక కిష్టయ్య, యారా బిక్షపతి, గొట్టిపాముల శ్రీనివాసరాజు తదితరున్నారు.



ప్రజాజ్యోతి

శనివారం, 19 అక్టోబర్ 2024

## 30 ఏళ్ల కళ తీర్చిన ఎమ్మెల్యే వేములకు కృతజ్ఞతలు తెలిపిన కొత్తగూడెం గ్రామస్తులు

రామన్నపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి

మండలంలోని కొత్తగూడెం గ్రామ ప్రజలు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను నకిరేకల్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. లక్ష్మాపురం నుండి కొత్తగూడెం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు



నిధులుహామంజూరు చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, జిల్లా కాంగ్రెస్ నాయకుడు శంబాలహావెంకటేశంహాలు మాట్లాడుతూ తమ గ్రామ ప్రజల 30 ఏళ్ల కలను నెరవేర్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం కు రుణపడి ఉంటామన్నారు.హారోడ్డు నిర్మాణం జరిగితే తమ కష్టాలు తీరుతాయని ఆనందం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణంతో గ్రామ రూపురేఖలు మారిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, గ్రామ యువకులు ,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

మోతె అక్టోబర్ 18( ప్రజా జ్యోతి ):

డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై యాదవేందర్



రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నామవరం గ్రామం లో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సైబర్,నేరాల పైన,గంజాయి, డ్రగ్స్,మత్తు మందుల పైన రోడ్డు ప్రమాదాల పై పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఎస్సై రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..... మూడు నమ్మకాలపై రోడ్డు ప్రమాదాలపై సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులపై గుట్కాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికావద్దు, బ్యాంకు ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరలకు తెలుపవద్దు సూచించారు. ఇతరుల ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులై మెసేజ్లలో వచ్చే బ్లూ లింకును అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 19 30 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. రోడ్లపై నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దని 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించవద్దని యువత లోని యాప్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శీను, కోటయ్య కానిస్టేబుల్ రామ నర్సయ్య, కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య గోపయ్య గురులింగం కృష్ణ నాగార్జున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు పత్రాలను కార్యదర్శులకు అందజేయాలి - ఎంపిడిఓ శేషగిరి శర్మ

మిర్యాలగూడ,అక్టోబర్ 18,( ప్రజాజ్యోతి ): ఎల్ఆర్ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు భూమికి సంబంధించిన పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ కోరారు. శుక్రవారం



స్థానికంగా మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు సేల్ డీడ్, లేఅవుట్ ప్లాన్, ఇటీవల తీసుకున్న ఈసీ మొదలగు డాక్యుమెంట్స్ కార్యదర్శికి అందజేయాలన్నారు. దీనివలన ఇంటి యజమానులకు సంబంధిత ప్లాటులో నిర్మాణ అనుమతులు సులభంగా లభిస్తాయని, క్రయవిక్రయాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ కొనసాగించేందుకు ప్రభుత్వ సెలవు దినాలలో, ఆదివారం కూడా అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ అవకాశాన్ని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థి సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తాం

ఆలేరు, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిస్తామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు రెండు రాష్ట్ర కమిటీల





ప్రధాన కార్యదర్శిలు ఎస్వీ శ్రీకాంత్, నాగరాజు లు అన్నారు. పిడిఎస్యు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుక్రవారం ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్లో జిల్లా అధ్యక్షులు ఆర్ ఉదయ్, మామిడాల ప్రవీణ్ నా అధ్యక్షతన అర్థ శతాబ్దోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా




యూనివర్సిటీలో జార్జిరెడ్డి స్థాపించిన పిడిఎస్యు జంపాల చంద్రశేఖర ప్రసాద్, రంగవల్లి, మారోజు వీరన్న, కొలనుపాక గ్రామానికి చెందిన కోలాశంకర్ వంటి అమరవీరుల త్యాగాలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసి అక్రమ నిర్బంధాలను ఎదుర్కొంటూ విద్యార్థులకు అండగా నిలిచిందని, పోరాటాలు చేసి రాష్ట్రం తెచ్చుకున్న విద్యార్థుల జీవితాలు మాత్రం మారలేదని, 10 ఏళ్ల బి.ఆర్.ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేసిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సమస్యలతో పాటు విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలలు గడుస్తున్న విద్యార్థులను పట్టించుకోవడంలేదని, ఆరు నెలలుగా గురుకుల, హాస్టల్ అద్దెపకాయలు ఇవ్వకపోవడంతో, కాంట్రాక్టర్లు హాస్టళ్లకు తాళాలు వేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను రోడ్డున పడేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మూడు ఏళ్లుగా ఇంటర్ విద్యార్థులకు, నాలుగేళ్లుగా డిగ్రీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయలేదని దీంతో ప్రైవేటు డిగ్రీ యాజమాన్యాలు సమ్మెకు దిగాయని, స్కాలర్షిప్స్ రాక యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. 30% నిధులు విద్యారంగానికి కేటాయించవలసి ఉండగా కేవలం 7% కేటాయించి విద్యార్థులకు అన్యాయం చేసిందని, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు మూసివేసి కార్పొరేట్ స్కూళ్లకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి గురుకుల హాస్టల్ కేటాయించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్పులను వెంటనే విడుదల చేయాలని, కార్పొరేట్ సంస్థల ఫీజుల నియంత్రణకై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే రాష్ట్రస్థాయి అర్థ శతాబ్దోత్సవ సభకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సభకు ముందు పిడిఎస్యు నాయకులు, కార్యకర్తలు ఆలేరు బస్టాండు నుండి దినేష్ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శిలు రాచకొండ జనార్ధన్, ఎం బిక్షపతి, పూర్వ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నాగరాజు, బేజాడి కుమార్, సహదేవ్, తొలితరం పిడిఎస్యు నాయకులు పూల నాగయ్య, కడకంచి కృష్ణయ్య, మంద సోమరాజు, గడ్డం సిద్ధులు, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఈ కుమార్, పడాల శివ, కుమారస్వామి, బాలకృష్ణ, ఎం మహేష్, ఆకుల కృష్ణ, మురళి, పరమేష్, ఇక్కిరి బీరయ్య, మధు, బర్మా బాబు, సిద్ధులు, సిహెచ్ రాజయ్య, నేరేడు స్వామి, మోతిలాలు తదితరులు ఉన్నారు.

## అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లలో ప్రవేశాలకు అనుమతి

- **ఒక్కొక్కళాశాలలో 172 సీట్లు**
- **అడ్మిషన్లు పొందేందుకు చివరి తేదీ ఈనెల 30**
- **యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **శిక్షణ పూర్తి అయిన తర్వాత నూరు శాతం జాబ్ గ్యారంటీ**
- **జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

ప్రజా జోతి ప్రతినిధి/నల్గొండ

జిల్లా లో చదువుకున్న, చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు వివిధ వృత్తులలో నైపుణ్యాలను పెంపొందింపజేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలలో ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలో మొత్తం నాలుగు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలకు ఈ సంవత్సరానికి నల్గొండ బాయ్స్(ఐ టి ఐ), అనుముల, డిండి అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలకు అనుమతి వచ్చిందని, ఈ



సంవత్సరం నుండే ఈ కళాశాలల్లో కోర్సులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.జిల్లాలోని యువత ఈనెల 30 లోపు ఆయా కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలలో ప్రవేశాల విషయమై శుక్రవారం కలెక్టర్ జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఒక్కో కళాశాలలో 172 సీట్లకు 6 కోర్సులు ఉంటాయని ,4 కోర్సులు (1) సంవత్సరానికి సంబంధించి ఉంటాయని, 2 కోర్సులు మాత్రం (2)సంవత్సరాలకు సంబంధించి ఉంటాయని తెలిపారు.ఈ కోర్సులలో ప్రవేశం పొందేందుకు పదవతరగతి ఉత్తీర్ణులై ఉండాలని,అంతకన్నా ఎక్కువ చదివిన వారు సైతం అర్హులని ఆయన పేర్కొన్నారు.రెండు సంవత్సరాలు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లలో చేరి శిక్షణ తీసుకున్న తర్వాత నూరు శాతం జాబ్ గ్యారంటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈనెల 25 లోగా జిల్లాలో అనుమతించిన అన్ని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో నూటికి నూరు శాతం సీట్లు భర్తీ కావాలని, ఇందుకుగాను ఒక్కొక్కళాశాలకు నోడల్ అధికారిని నియమిస్తున్నట్లు అయన తెలిపారు. ప్రవేశానికి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆయన ఆదేశించారు.నల్గొండ బాయ్స్ (ఐటిఐ)ఏ టి సి కేంద్రానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఇన్చార్జిగా ,అనుముల అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు డీఈఓ ను, డిండి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని నోడల్ ఆధికారిగా నియమించినట్లు తెలిపారు.అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలలో అడ్మిషన్లపై స్థానిక కేబుల్ ఛానళ్ళు, స్థానిక మీడియా, అధికారిక మీడియాలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని ఆయన ఆదేశించారు.అలాగే ఇంటర్ ,డిగ్రీ కళాశాలల్లో సైతం విద్యార్థులకు తెలియజేయాలని, విద్యార్థులు ఈనెల 25 నాటికి ఎస్ఎస్ సి, కులము, ఇతర ధృవపత్రాలతో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల్లోని కోర్సులలో అడ్మిషన్లు పొందాలని చెప్పారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రం పనులను వేగవంతం చేయాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అన్ని ఏటీసీలలో పూర్తిస్థాయిలో సీట్ల భర్తీకి అధికారులందరూ టీం వర్క్ చేయాలని ఆదేశించారు.సోమవారం నాటికి ప్రతి కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య 100 దాటాలని,ఈ నేల 25 వరకు 172 సీట్లు భర్తీ కావాలని చెప్పారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ తదితరులు మాట్లాడారు.

## ఉద్యమకారుడికి చేయూత అందించిన సొసైటీ సభ్యులు

మఠంపల్లి అక్టోబర్ 18 ప్రజా జ్యోతి

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు, ఉద్యమకారుడు పోతబత్తిని శ్రీనివాస్ కు ఇటీవల హుజూర్ నగర్-మట్టపల్లి బైపాస్ లో రోడ్డు ప్రమాదం జరిగి,ఈ ప్రమాదంలో ఆపరేషన్ చేసి కుడి కాలు ను తొలగించారు.ఈ విషయం తెలుసుకున్న సహచర ఉద్యమకారులు శ్రీనివాస్ కు ఓపెన్ ఐస్ సొసైటీ తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హైకోర్ట్ అడ్వకేట్ డాక్టర్ భూక్యా కృష్ణ నాయక్, సొసైటీ సభ్యులు సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్,షేక్ దస్తగిరి,షేక్ అబ్దుల్ మజీద్,భూక్యా రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పాలకవీడు,అక్టోబర్ 18(ప్రజా జ్యోతి ): పాలకీడు మండల కేంద్రంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులైన ఎం బాలు, వై రామానుజన్, కే వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్, రాములను నేరేడుచర్ల ఎంఈఓ సత్యనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా, పాలకీడు ఎంఈఓ , స్థానిక పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య అధ్యక్షతన స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఘనంగా సన్మానించారు.శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమమైన,నాణ్యమైన, గుణవంతమైన విద్య బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారు అన్నారు. పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మాలోతు బాలు నాయక్

మఠంపల్లి అక్టోబర్ 18 ప్రజాజ్యోతి
మండలంలోని భీమ్ల గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం సీనియర్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి




అధ్యక్షతన సిపిఎం మండల 8 వ మహాసభ శుక్రవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమావేశంలో పార్టీ యొక్క భవిష్యత్తు గురించి,ఈ మూడు సంవత్సరాలలో పార్టీ చేసిన ఉద్యమాల గురించి మరియు కమిటీ యొక్క పనితనం గురించి చర్చించి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శిగా మాలోత్ బాలు నాయక్ రెండవసారి ఎన్నుకోవడం జరిగింది.ఎన్నిక జిల్లా కమిటీ సభ్యులు పాండు నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ బరోపేతానికి నిరంతరం పాడు పడతానని అన్నారు అదేవిధంగా పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారులకు విన్నవిస్తూ పరిష్కారం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపై పడిన పిడుగు గృహొపకరణాలు దగ్ధం

మిర్యాలగూడ, అక్టోబర్ 18,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని 27వ వార్డు శాంతినగర్ లో శుక్రవారం బోలా లక్ష్మీనారాయణ ఇంటిపై పిడుగు పడటంతో ఆయన ఇంటితోపాటు సమీపంలోని మరో 15 ఇళ్లలో గృహోపకరణాలు టీవీలు, ఫ్రిడ్జ్లు, కూలర్లు కాలిపోయాయి. తీవ్రంగా ఆస్తి నష్టం సంబంధించినట్లు బాధితులు తెలిపారు. ఈ ప్రమాదంపై అధికారులు స్పందించి నష్టాన్ని అంచనా వేసి, పరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు అధికారులను వేడుకుంటున్నారు.



# ఈ డబ్ల్యూ ఎస్ కోటా కింద ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు అన్యాయం

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ మధుబాబు

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ
రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయ నియమాకాలలో ఈ డబ్ల్యూ ఎస్ కోటా కింద ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, విషయంపై ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అన్నారు.శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో మనువాదాన్ని అమలు చేయాలని కుట్ర పన్నుతోందని ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేయడం తగదన్నారు.ఎస్సీ వర్గీకరణ ఆలోచన ను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

నూతన కమిటీ ఏర్పాటు..
ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అధ్యక్షతన నల్లగొండ జిల్లా కోచైర్మన్లు అద్దంకి రవీందర్,చింతపల్లి బాలకృష్ణ, సంద యాదగిరి,నామ చక్రవర్తి, అంగరాజు స్వర్ణలత, పేయ్యల గీత, రాష్ట్ర నాయకులు ఎన్నమల్ల అనిల్ ఆధ్వర్యంలో నల్లగొండ నియోజక వర్గ నూతన కమిటీని నియమించారు.నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ గా రొయ్య కిరణ్,నియోజకవర్గ కో కన్వీనర్లుగా అన్నిమల్ల లింగస్వామి,నల్లగొండ మండల కన్వీనర్ గా బోగరి రామకృష్ణ, కో కన్వీనర్ గా నామ రాములు, పట్టణ కన్వీనర్ గా ఎనమల్ల మహేష్,కో కన్వీనర్లుగా గండమల విగ్నేష్,సంద వరప్రసాద్,కట్ట సత్యం,బోగరిరవీందర్, కనగలమండల



కన్వీనర్ గా రొయ్య ప్రేమ్ సాగర్,కో కన్వీనర్లుగా కందుల గణేష్, అనిమల్ మహేష్,తిప్పర్తి మండల కన్వీనర్ గా నామ రాంబాబు,పంగా రెక్క శ్రీను, జాగటి బాలు, బొల్లేదు పవన్, ను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో మాల మహానాడు నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శి అన్నిమల డిండి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముదుసు బిక్షం, గుర్రంపోడు మండల అధ్యక్షుడు ముసుకు పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలో సీనియర్లకు ప్రాధాన్యతను కల్పించాలి

### రఘునాధపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎంపీఓ కు వినతి పత్రం

మఠంపల్లి అక్టోబర్ 18 ప్రజా జ్యోతి
మండలంలోని రఘునాధపాలెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కమిటీలలో చాలా



అవమానాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నిజమైన నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అవమానాలకు ఎదుర్కొంటున్నామని ఓవర్గం ఆవేదన చెందుతుంది.కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారే, పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూ,పార్టీ కోసం కష్టపడి, ఆస్తులమ్ముకొని,కేసులు నమోదు చేసుకొని,పార్టీ అధికారంలో తీసుకోరావడానికి తీవ్రంగా కష్టపడ్డ కార్యకర్తలని అణచి వేస్తున్నారను,కావాలని పని గట్టుకొని ఒక వర్గం వారు ఏ కార్యక్రమం చేసిన అడ్డుపడుతూ, కార్యకర్తలని మనోవేదనకు గురి చేస్తున్నారు,ఇప్పుడు కూడా మమ్మల్ని గుర్తించకపోతే ఎలా అని తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు కానీ ఇటీవల ఇందిరమ్మ కమిటీలో,ఒక వర్గం వారు,గ్రామ శాఖ అధ్యక్షుడికి సమాచారం లేకుండా,సీనియర్స్ కి ప్రాధాన్యం లేకుండా,వాళ్లకి నచ్చిన వారిని, ఎన్నుకొని,పేర్లను పైకి పంపించడం జరిగినది, కావున రఘునాధపాలెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీవో ప్రవీణ్ కు,వేరే వర్గం ఇచ్చిన పేర్లను నిలిపివేసి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎన్నుకోబడిన పేర్లను ఇందిరమ్మ కమిటీలో నియమించాలని వినతి పత్రం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బ రవీందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ సన్నగండ్ల పకీర అహ్మద్,పందిరి పుల్లారెడ్డి, మహమ్మద్ జమీల్,నాయుడు లక్ష్మయ్య,మాగం నరసింహారావు, రేడబోతుల శ్రీనివాసరెడ్డి,కిషన్ నాయక్,పెద్దారపు పున్నయ్య,వెంకట్ నారాయణ,బొబ్బ సీతారామరెడ్డి, దేవపంగు అచ్చయ్య,మన్సూర్ అలీ,యాదగిరి,సైదారావు,నాయుడు సైదయ్య,చలికంటి వెంకటేష్,సయ్యద్ నాగుల్ మీర,పీల్లుట్ల భద్రయ్య,తోట కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక, ఒత్తిడిలు ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి చికిత్స అందించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)
జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మానసిక ఆరోగ్య మాసోత్సవం లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు అలాగే ఎం ఎల్ హెచ్ పి లకు మానసిక ఆరోగ్యం పై శిక్షణా కార్యక్రమం అలాగే ఎన్ సి డి రీ ఓరియంటేషన్ కార్యక్రమము జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ హనుమంతు కే జెండాగే ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని కార్యక్రమంలో ముందు నిలపాలని మానసిక ఆందోళనలు ఒత్తిడిలు ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి సరియైన చికిత్స అందించేటట్లు చూడాలని 14416 టోల్ ఫ్రీ నెంబరు అందరికీ తెలిసేటట్టు మానసిక ఆందోళనలు ఉన్న వారికి సరియైన సేవలు అందేటట్లు,హైపర్ టెన్షన్ మరియు డయాబెటిక్ పేషెంట్లను గుర్తించి నెలల వారీగా వారికి సరియైన మందులు అందేలా చూడాలని ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు పెంచాలని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ యశోద మాట్లాడుతూ వైద్యాధికారులు తమ పరిధిలోని మానసిక ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వాళ్లకు వైద్య చికిత్స ఇప్పించాల్సిన బాధ్యత ఉందని దాని కోసం అందరూ కృషి చేయాలని తెలియజేశారు అదేవిధంగా సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రీతి స్వరూప్ జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని వారిని సంప్రదించి చికిత్స ఇప్పించాలని తెలిపారుఈ శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ ప్రీతీ స్వరూప్ మాట్లాడుతూ మానసిక రుగ్మతలను గుర్తించడానికి అనేక నైపుణ్యాలను సవివరంగా వివరించారు అలాగే స్ట్రెస్ మేనేజ్మెంట్ పై సమగ్రంగా వివరించారుడాక్టర్ సత్యేంద్రనాథ్ డబ్ల్యూ హెచ్ ఓ కన్సల్టెంట్ మాట్లాడుతూ ఎన్ సి డి స్క్రీనింగ్ మరియు ఎన్ సి డి ఫాలో గూర్చి సవివరంగా వివరించారు.అనంతరం అనీమియా ముక్త్ భరత్ అనే పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్ ఏ డి హెచ్ ఓ ,డాక్టర్ రామకృష్ణ పి ఓ సి హెచ్ ఐ డాక్టర్ శిల్పిని డి వై డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాయి శోభ ఎన్ వి బి డి సి పి ,డాక్టర్ సుమన్ కళ్యాణ్ పి ఓ ఎన్ సి డి మరియమ్మ డి పి సి, ఇస్త్రారి డి పి సి పాల్గొన్నారు.






## ప్రభుత్వం పథకాల పేరు తో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: పటేల్ వంశీ రెడ్డి

### ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

ఆలేరు, అక్టోబర్18 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరులో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిధులు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఉపయోగం లేని ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించడం పై ప్రజలలో చర్చలు కొనసాగుతున్నాయని సూచించారు. ఆర్థిక సహకారం పై మహిళలకు ఇస్తామన్న 2500రూ పథకం, నిరుద్యోగ భరోసా లాంటి పథకాలు ప్రారంభించాలని కోరారు. దీంతో పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్ కోసం కొన్ని సంవత్సరాల నుండి కళాశాల యాజమాన్యం ఎదురుచూస్తున్నారని గుర్తుచేసారు. లెక్చరర్ లకు జీతాలు ఇవ్వడానికి, భవనాలకు అద్దె కట్టడానికి అప్పులు చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. అప్పులు కట్ట లేక కొన్ని కళాశాలలు మూతపడ్డాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వాలు మారాలని భావించారు. ప్రజలకు న్యాయం చేసేలా ప్రభుత్వాలు ఉండాలన్నారు. స్కాలర్‌షిప్ ల కోసం ఎదురుచూడలేక విద్యాసంస్థలు సమ్మె చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టి లో ఉంచుకొని నిధులు విడుదల చేయాలని కోరారు. ఆలేరు రైల్వే గేటు తెరవడానికి కొన్ని సంవత్సరాల నుండి ప్రజలకు ఎదురుచూపులకు పరిమితం అయ్యింది. ప్రభుత్వాలు మారిన ప్రజా సమస్యలు పరిష్కారం లో నాయకులు విఫలమయ్యారు.



## గ్రామా పంచాయతీల్లో జన సురక్ష బీమా పథకం

**బీమా పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి**
**ఈ నెల 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 15 వరకు మూడ్నెళ్ల పాటు పి ఎం జె జె బి వై అలాగే పి ఎం ఎస్ బి వై పథకాల ప్రచారం ప్రతి గ్రామ పంచాయతీల్లో చేపట్టాలి**
**కలెక్టర్ హనుమంతు కె జెండగే**

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి) మినీ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ మాట్లడుతూ





పీఎంఎస్బీవైలో ఏడాదికి రూ.20 ప్రీమియంతో ప్రమాద బీమా కవర్ అయ్యేలా 18-70 ఏళ్ల మధ్య వయస్సున్న వారు అర్హులన్నారు. పీఎంజేజేబీవైలో రూ.436 వార్షిక ప్రీమియంతో అన్ని రకాల మరణాలను కవర్ చేస్తుందన్నారు. 18-50 ఏళ్ల మధ్య వారు ఈ బీమా పొందవచ్చ న్నారు. ఈ బీమా పథకాలను అన్ని బ్యాంకులు, తపాలా కార్యాలయాల నుంచి పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ కే.శివరామకృష్ణ,పశుసంవర్ధక శాఖ అధికారి వి.కృష్ణ,జిల్లా పంచాయతీ అధికారి సునంద రెడ్డి,బ్యాంకు ,నాబార్డు అలాగే పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అధికారులు బాధ్యతగా పనిచేయాలి -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### దామరచర్ల లో ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం

మిర్యాలగూడ, అక్టోబర్ 18,( ప్రజాజ్యోతి ): ప్రజా సమస్యలపై అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం



చుట్టారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వాటిలో ఎన్ని సమస్యలు పరిష్కారమయ్యాయి అనే విషయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నేటి నుండి వారంలో ఏదో ఒక రోజు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతామని అందుబాటులో లేని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం గ్రామంలో ప్రజా ప్రతినిధులు లేనందువలన కార్యదర్శులే బాధ్యతగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో అధికారులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

గ్రామస్థాయిలో ఏ సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు అధికారులు అందుబాటులో ఉండి పనిచేయాలని కోరారు. ప్రజలు రైతులు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు జిల్లా, నియోజకవర్గ కేంద్రానికి ఇబ్బందులు పడి రాకుండా ఉండేందుకు తామే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించేలా కృషి చేసే ఉద్దేశంతోటే ప్రజాత్వాలను కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతివారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుందని తెలిపారు. డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ గత



ప్రభుత్వంలో అధికారులు టిఆర్ఎస్ నాయకుల కనుసనల్లో పనిచేశారని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజాపాలన పేరుతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధిలో దూసుకుపోతున్నామని అన్నారు. అధికారులుప్రజలకు బాధ్యతగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ దామరచర్ల,అడవిదేవులపల్లి మండలాలలో అటవీ భూములలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న పేద రైతులకు పట్టాలు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సహకారంతో కృషి చేస్తామని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, తహసిల్దార్ జవహర్ లాల్, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎస్సై ఇరుగు రవి, మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, తాజా మాజీ సర్పంచులు బంటు కిరణ్, చల్ల అంజిరెడ్డి,రవితేజ నాయక్, ఎల్ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మార్వో మంగ

మఠంపల్లి అక్టోబర్ 18 ప్రజాజ్యోతి
మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, బక్కమంతుల గూడెం,పెదవీడు గ్రామలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మార్వో మంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామంలో ఐకెపి,పిఎసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం జరిగేలా చేస్తున్న ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని గ్రేడ్ ఏ వన్ ధాన్యానికి 2320 సాధారణ ధాన్యానికి 2,320 మద్దతు పాటు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రాజేశ్వర్, డిటి రాంరెడ్డి,ఏపీఎం, పిఎసిఎస్ చైర్మన్ జువాజీ రామచంద్రయ్య,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు గంగసాని ఎల్లారెడ్డి,పెదవీడు గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ కరీం, పిఎసిఎస్ సీఈవో తిరుపతయ్య, సీసీలు, రైతులు గోవింద్ రెడ్డి,ప్రతాపరెడ్డి





ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ బి, ఎస్ లత.

మునగాల అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):
మునగాల మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాని అడిషనల్ కలెక్టర్ బి, ఎస్ లత శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, దళారులను నమ్మి మోసపోవద్దు అని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టోకెన్ సిస్టం ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు తెమ శాతం చూసుకొని ఆరబెట్టిన అనంతరం ఐకెపి కేంద్రానికి తీసుకుని రావాలి అని తెలిపారు. రిజిస్టర్లను మెయింటన్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్మ ఈథరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల కోటయ్య,ఓరుగంటి రవి, మలుసూరు, గుండు నాగేశ్వరావు, మండవ శ్రీను, బిజెపి మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్,సీసీ సత్యం. వివో ఏ సామ్రాజ్యం, ముంతా మాధవి,రైతులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు షాక్ కు గురైన సైదులు కుటుంబానికి అండగా నిలబడదాం: సామాజిక కార్యకర్త గంధం సైదులు

మునగాల అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):
ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న బాధితుని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త గంధం సైదులు కోరారు. గత వారం రోజుల క్రితం



మునగాలలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన ఎల్ సైదులు అనే వర్కర్ కరెంట్ షాక్కు కరెంటు షాక్ కు గురై తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందటం బాధాకరమన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఐదున్నర లక్షలకు పైగా చికిత్స కోసం ఖర్చు పెట్టారని తమ ఇంటి స్థలాన్ని కొదవ పెట్టి ఆసుపత్రిలో రెండు లక్షల కట్టారని మెరుగైన వైద్యం చేయాలంటే మరో ఐదు లక్షల వరకు ఖర్చు అవుతున్నందున ప్రాణదాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లంజపల్లి శ్రీను, పంది జాన్,నాగార్జున,లంజపల్లి, నాగేశ్వరావు,లంజపల్లి, లాజరు,దానెల్, ఆనందు,లింగయ్య పల్లెటీ,ఎం భగత్ వెంకటేష్,రవి తిరపయ్య, సుమంత్, జాన్ సుందర్ లు పాల్గొన్నారు.

## కళా ఉత్సవ్ రాష్ట్రస్థాయికి ఎంపికైన కోదాడ విద్యార్థులు

ఎంఈఓ ఎండి సలీం షరీఫ్

కోదాడ టౌన్ అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)
సూర్యా పేట జిల్లా కేంద్రం లో గత రెండు రోజులుగా జిల్లా విద్యాశాఖ నేతృత్వంలో జరిగిన కళా ఉత్సవ్ పోటీలలో కోదాడ బాలుర ఉన్నత




పాఠశాలకు చెందిన 3 గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ , జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు , ఉపాధ్యాయులు శు క్రవారం పాఠశాల లో విద్యార్థులుకు అభినందనలు తెలిపారు . ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కాగా ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ పోటీ విభాగంలో పి.అక్షయ్ 9వ తరగతి బాలుర ఉన్నత పాఠశాల కోదాడ, విజువల్ ఆర్ట్స్ కేటగిరీలో 3డి ఆర్ట్స్ నందు ఎస్ డి .సాదిక్ 9 వ తరగతి బాలుర ఉన్నత పాఠశాల కోదాడ, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ కే టగిరి నందు పి. హరీష్ కుమార్ 9వ తరగతి బాలుర ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలియజేసినారు, నవంబరు 1,2 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలన్నారు.

## పిడుగు పడి.. బర్రె మృతి

గరిడేపల్లి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సోమ్లాతండ గ్రామంలో పిడుగు పడి బర్రె మృతి చెందినది.తండా కి చెందిన గుగులోతు పులిసింగ్ నాయక్ ఆయన వ్యవసాయ పొలం వద్ద కట్టివేశాడు. శుక్రవారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన వర్షం కురిసింది.ఒక్కసారి గా ఉ



రుములు,మెరుపులు అధికమై బర్రె ఉన్న ప్రాంతంలో పిడుగు పడింది.దీంతో పులిసింగ్ నాయక్ వెళ్లి చూడగా అరవై వేల రూపాయల విలువ గల బర్రె మృతి చెందింది.తనకు జీవనాధారంగా ఉన్న బర్రె చనిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.అనంతరం వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరసంస్కృతికి విరుగుడు పుస్తక పఠనమే

తెలంగాణ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు

కోదాడ టౌన్ అక్టోబర్ 18( ప్రజా జ్యోతి)
నేరసంస్కృతిని తుదముట్టించడానికి, సమాజం సమతుల్యతను సాధించటానికి పుస్తకపఠనం శక్తివంతమైన పనిముట్టుగా ఉపయోగపడుతుందని తెలంగాణ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు అన్నారు. ప్రముఖ కవి రచయిత జూలూరు గౌరీశంకర్ రచించిన ఆత్మకథనాత్మక దీర్ఘకావ్యం “జూలూరు పథం” గ్రంథాన్ని సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి జిల్లాల్లోని 94 గ్రంథాలయాలకు బహూకరించే కార్యక్రమ సభ శుక్రవారం కోదాడ పెన్షనర్స్ భవన్ లో జరిగింది. సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాణోతు బాలమ్మకు “జూలూరు పథం” 200 గ్రంథాలను పల్లె నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం విద్వేషాల నుంచి బైటపడి శాంతివైపు పయనించాలంటే పుస్తకమే పదునైన ఆయుధమన్నారు. శాస్త్రసాంకేతిక రంగాలు ఎన్నెన్నో విప్లవాలను సృష్టిస్తున్నా వ్యక్తుల్లో సమాజంలో నైతిక విలువలను ప్రతిష్ఠించే శక్తి సాహిత్య సాంస్కృతిక రంగాలకే ఉంటుందన్నారు. పల్లె పల్లెనా గ్రంథాలయాలను ఎంతగా అభివృద్ధఇ పరిస్తే సమాజం అంతగా ప్రశాంతంగా ఉంటుందని పల్లె నాగేశ్వరరావు తెలిపారు. అంబేద్కర్ అధ్యయన జానం ద్వారానే తన అట్టడుగు జాతులకు విముక్తి ప్రసాదించే మార్గాలను కనుక్కొనగలిగాడని, భారత రాజ్యాంగాన్ని దేశం చేతికి అందించగలిగాడని తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు ప్రసేన్ మాట్లాడుతూ నడిగూడెం జమిందార్ నాయిన వెంకట రంగారావు తెలుగు భాషాభివృద్ధికి 120 గ్రంథాలయాలను స్థాపించి, 60 గ్రంథాలను ముద్రించి తెలుగు భాషాభివృద్ధికి కృషిచేశారని గుర్తు చేశారు. అదే నడిగూడెం నుంచి వచ్చిన జూలూరు ప్రతి ఉద్యమ మలుపు దగ్గర నిలిచి 300 పుస్తకాలను తీసుకువచ్చి అస్తిత్వ ఉద్యమ సాహిత్యాన్ని వెలువరించారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖవైద్యులు డా. జాస్తి సుబ్బారావు, రాయపూడి చిన్ని, పారసీతయ్య, సి.హెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ముత్తవరపు



పాండు రంగారావు, బద్దం బద్రారెడ్డి, పందిరి నాగిరెడ్డి, పయిడిమర్రి సత్యబాబు, బంగారు నాగమణిచ యస్ ఆర్ కే మూర్తి, వేముల వెంకటేశ్వర్లు, పాలేటి నాగేశ్వరరావు, పుప్పాల కృష్ణమూర్తి, గంధం బంగారు, రావెళ్ళ సీతారామయ్య, యం.డి.ఖలీల్ అహ్మద్, డి.యన్.స్వామి, బొల్లు రాంబాబు, వక్కంతుల నాగార్జున, పెదనాటి వెంకటేశ్వర్లు, వేనేపల్లి శ్రీనివాసరావు, చింతలపాటి శ్రీనివాసరావు, పాకనాటి రాఘవరెడ్డి, ముత్తవరపు రామారావు, దేవబత్తిని నాగార్జున, అనంతారపు బ్రహ్మం, బడుగుల సైదులు, అర్వపల్లి శంకర్, ఉప్పల యుగంధర్ రెడ్డి, చిల్లంచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి సీసీ కెమెరాల కోసం ముందుకు వచ్చిన దాతలు

దాతాలకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు: గుండాల ఏస్ ఐ సైదులు

ఏస్ ఐ సైదులు కి ఘన సన్మానం

సుద్దాల గ్రామం శాంతి భద్రతుల దృశ్య సీసీ కెమెరాల ఏర్పాటుకై ఎస్సై సైదులు పిలుపుమేరకు ముందుకొచ్చిన దాతలు

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి) గుండాల మండలం ఏస్ ఐ సైదులు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకొని శాంతి భద్రతలకు సహకరించాలని.సుద్దాల గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీకెమెరాల ఏర్పాటుకు తమవంతు విరాళంగా అంబాల వారసుడు సుద్దాల అల్లుడు కోలా కృష్ణ మహేశ్వరి జీవన్ గౌడ్ రేవతి సుద్దాల గ్రామానికి సీసీ కెమెరాల గురించి 20000 వేల రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాయిని కృష్ణరెడ్డి 10000 వెల రూపాయలు ఎరుకాల మండల అధ్యక్షుడు అంగిడి కృష్ణ 5000 రూపాయలు సిసి కెమెరాలకు అందజేశారు. ప్రధానంగా సుద్దాల గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని దొంగతనాల కూడా అరికట్టవచ్చని అరికట్టేందుకు ఈ నిఘా నేత్రాలు సత్ఫలితాలను ఇస్తాయని గుండాల ఏస్ ఐ సైదులు తెలిపారు. సిసి కెమెరాలు వల్ల ఎలాంటి నేరాలు ఘోరాలు దోపిడీలు దొంగతనాలు, హత్యలు, అత్యాచారాలు, మహిళల వేధింపు ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా బయటపడుతుందని విజ్ఞప్తి చేశారు, సీసీ కెమెరాల వల్ల అనేక కరుడుగట్టిన దొంగలను, రౌడీ షీటర్లను, అంతర్జాతీయ దొంగల ముఠా వంటి పెద్ద పెద్ద నేరాలు జరిగిన కూడా క్షణాలలో పట్టుకోవడం సులభంగా ఉంటుందని.సీసీ కెమెరాలను పెట్టుకోవాలని ఎస్ఐ సైదులు రాజకీయ పార్టీల నాయకులను విజ్ఞప్తి చేశారు, శాంతి భద్రతల పరిరక్షణమే పోలీసుల లక్ష్యమని నిరంతరం పోలీసులు శాంతిభద్రతల కోసం పరితపిస్తున్నప్పటికీ కొన్ని కొన్ని సంఘటనలు జరిగినప్పటికీ ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల దొంగల ఆచూకీ దొరకపోవడం జరుగుతుందని ఆయన ఈ విరాళం ఇచ్చినందుకు ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో పాల్గొన్న,మాజీ వైస్ జడ్పీ చైర్మన్ గడ్డమీది పాండరీ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయక్షుడు నాయిని కృష్ణ రెడ్డి,కుమార స్వామి,బత్తిని మహేష్ గౌడ్,గూడ రవి,కృష్ణమూర్తి,సత్యనారాయణ,భిక్షపతి,యాదగిరి,బిసు వెంకన్న,లక్ష్మీ నారాయణ, సోమన్న,యాదగిరి సర్,అంగిడి కృష్ణ,నర్సయ్య,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : తహసిల్దార్ బండ కవిత

గరిడేపల్లి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):
ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తహసిల్దార్ బండ కవిత తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో గల ఉన్న గడ్డిపల్లి లో 2, పొనుగోడు,రాయిని గూడెం, సర్వారం లలో కలిపి ఐదు పిఏసిఎస్ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా, గడ్డిపల్లి పిఏసిఎస్ లో రెండు మరియు పొనుగోడులో ఒకటి ప్రారంభించామన్నారు. మిగిలినవి ఈ రోజు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టుకుని రావాలని,తేమ శాతం 17 ఉ ఒడేటట్లు చూస్తూ,తాలు లేకుండా చూసుకోవాలని,సన్న వడ్లు,దొడ్డు వడ్లు వేర- ువేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని,కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేశామని,వర్షా కాలం అయినందున ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ సిద్ధంగా ఉంచమన్నరు.ధాన్యం తూకం వేయడానికి వేయింగ్ మిషన్, గన్ని సంచులు,తదితర ఏర్పాట్లు చేశామన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టోకెన్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు. గ్రేడ్ ఏ సన్న ధాన్యానికి 2320 దొడ్డు ధాన్యానికి 2300 మద్దతు ధర తో పాటు సన్నఒడ్ల కు రూ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ గంటా సుధాకర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్,సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్,మరియు వైస్ చైర్మన్,డైరెక్టర్లు సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

పెన్ పహాడ్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాని జిల్లాకలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ





సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టోకెన్ సిస్టం ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు తెమ శాతం చూసుకొని ఆరబెట్టిన తరువాత ఐకెపి కేంద్రానికి తీసుకుని రావాలని అన్నారు. రికార్డ్స్ తప్పనిసరిగా మెయింటన్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,రైతులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బంధువులపై కేసు

### మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు

### బిల్డింగ్ ఆక్రమించారని వ్యక్తి ఫిర్యాదు

హైదరాబాద్,అక్టోబర్18 :
మాజీ మంత్రి బంధువులపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. తమ ప్రాపర్టీలో మాజీ మంత్రి బంధువులు అక్రమంగా వచ్చి ఉంటున్నారంటూ బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి బంధువులపై మియాపూర్‌లో ట్రెస్‌పాస్, చీటింగ్ కేసు నమోదు అయ్యింది. దండు లచ్చిరాజు అనే వ్యక్తికి మియాపూర్‌లో ఐదు అంతస్థుల ప్రాపర్టీ ఉంది. అయితే మాజీ మంత్రి బంధువులు అక్రమంగా ఆక్రమించుకుని అక్కడే ఉంటున్నారని సదరు బాధితుడు వాపోయాడు. తన్నీరు గౌతం, బోయినిపల్లి వెంకటేశ్వర రావు, గోని రాజకుమార్ గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతి, తన్నీరు పద్మజారావు తన ప్రాపర్టీని ఆక్రమించారని బాధితుడు దండులచ్చిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫాస్మో హాస్పిటాలిటీ సర్వీసెస్ పేరుతో ప్రామిసరీ నోటు తీసుకుని చీటింగ్‌కు పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. బ్లాంక్ చెక్, బ్లాంక్ ప్రామిసరీనోటు తీసుకుని మరీ మాజీ మంత్రి బంధువులు చీటింగ్‌కు పాల్పడ్డారని.. తనకు తెలియకుండానే తన ఇంటిని అమ్మేశారని ఫిర్యాదు చేశారు. జంపన ప్రభావతి మీద లచ్చిరాజు ఆరోపణలు గుప్పించారు. తనకు వ్యతిరేకంగా ఇంజంక్షన్ ఆర్డర్ తెచ్చారని ఆరోపించారు. ఈ విషయంపై 2019 నుంచి లచ్చిరాజు పోరాడుతున్నట్లు తెలుస్తోంది. కేసు నమోదు అయిన వాళ్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావుగా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆయిల్ ఫామ్ సాగు పథకం అమలు

### జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి)
జిల్లా కలెక్టర్ హనుమంత్ జండాగే కొండిబ ఆధ్వర్యంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పథకం అమలు గురించి వ్యవసాయ ఉద్యాన అధికారులు అలాగే ఆయిల్ ఫీడ్ పంపిణీ ఉద్యోగులు అందరికీ సమన్వయ సమావేశం నిర్వహించారు భారతదేశంలో వంటనూనెల ఉత్పత్తి దాదాపు 11 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండగా వినియోగం సుమారు 23 – 25 మిలియన్ టన్నులు భారతదేశంలో వంటనూనెల లోటును సుమారు 70 నుండి 80 వేల కోట్ల రూపాయల విదేశీ మార్గ ద్రవ్యాన్ని వెచ్చించి దిగుమతుల ద్వారా సమకూర్చుకుంటున్నాము ఈ మొత్తం దిగుమతుల్లో పామాయిల్ వాటా 67% గా ఉంది ప్రస్తుతం భారత దేశంలో 11.75 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగవుతూ 3.96 లక్షల మెట్రిక్ట్ టన్నులు వార్షిక ముడి ఉత్పత్తి జరుగుతున్నది కాగా జాతీయంగా డిమాండ్ దాదాపు 100 లక్షల మెట్రిక్ టన్నులు మన భారతదేశంలో 72% పామాయిల్ ఆహార ప్రయోజనాలకు మరియు 208 శాతం పామ్ ఆయిల్ ఆహారేతర ప్రయోజనాల కోసం వినియోగించబడుతుంది



పామాయిల్ ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించాలంటే దేశంలో సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయడం అవసరమని అంచనా నూనె గింజల పంటల్లో కెల్లా ఆయిల్ ఫామ్ ఎక్కువ దిగుబడినిస్తుంది ఒక ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో రెండు మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేపట్టవచ్చు ఇతర పంటలతో పోల్చినట్లయితే ఆయిల్ ఫామ్ పంట యాజమాన్యం సులభతరంగా ఉంటుంది

అలాగే సాగు ఖర్చు కూడా తక్కువ ఆయిల్ ఫామ్ సాగు ద్వారా కనీసం 25 30 సంవత్సరాల వరకు సంవత్సరానికి సుమారు ఒక లక్ష ఇరవై వేలు వరకు ఆదాయం పొందవచ్చు ఆయిల్ ఫామ్ తోటలలో తొలి మూడు సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి ఆదాయాన్ని పొందవచ్చు ఈ పంట సాగు చేసే రైతులకు మార్కెటింగ్ ఇబ్బందులు తలెత్తకుండా ఆయిల్ ఫామ్ చట్టం వారికి లోబడి కేటాయించబడిన కంపెనీలచే పంట కొనుగోలు చేయబడుతుంది దేశ పామాయిల్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అలాగే తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 53,700 మెట్ట ముడిఫాం ఆయిల్ ఉత్పత్తి జరుగుతుంది కాగా రాష్ట్ర అవసరాల కోసం మూడు లక్షల మెట్రిక్ టన్నుల పైగా ఫామ్ అయిల్ అవసరమని అంచనా మన రాష్ట్రంలో నూనె సంగ్రహణ శాతం (ఓ ఈ ఆర్ )19.0 2/గా ఉంది ఇది దేశంలోనే అత్యధికం ఒంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి భారత ప్రభుత్వం 1992 నుండి వివిధ కార్యక్రమాల ద్వారా ఆయిల్ ఫామ్ అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది 2021 నుండి ఎన్ ఎం ఈ ఓ –ఓ టి పథకం కింద ఆయిల్ ఫామ్ మొక్కలు ఎరువులు అంతర పంటల సాగు అలాగే విందు సేద్య పరికరాల ఏర్పాటు కోసం మొదటి నాలుగు సంవత్సరాల కాలంలో మొత్తము రూ50 వేల 918 రాయితీ ఇవ్వడం జరుగుతున్నది ఈ పథకం అమలు కొరకు తెలంగాణ ఆయిల్ సీడ్ కంపెనీని యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించడం జరిగింది ఎన్.ఎం ఈ ఓ–ఓ పి పథకం కింద గడిచిన రెండు సంవత్సరాల నుండి జిల్లాలో పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం జరుగుతున్నది ఇందు గాను తెలంగాణ ఆయిల్ ఫీడ్ వారు ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని అందుకు తగినట్లుగా విత్తన




మొలకల దిగుమతి చేసుకొని మొక్కలు పెంచి రైతులకు అందించడం జరుగుతుంది గడిచిన రెండు సంవత్సరాలలో జిల్లాలో 3,500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం జరిగినది ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 2500 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించబడినది ఇందులో ఇప్పటివరకు 650 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం పూర్తి అయినది వ్యవసాయ శాఖ అధికారు ల యొక్క సమన్వయంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంకు కేటాయించు కొన్న ఆయిల్ ఫామ్ సాగు యొక్క లక్ష్యాన్ని పూర్తిచేయాలని గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో మిగిలిన 1850 ఎకరాలు త్వరితగతిన పూర్తి చేయుటకు జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు ఒక్కొక్కరికి కనీసం 25 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే కొండిబ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు ఉన్న అవకాశాలు అట్లాగే అవశ్యకత దృష్ట్యా పంట వైవిధ్యలో భాగంగా వరి నుండి ఆయిల్ ఫామ్ వైపు రైతులను ప్రోత్సహించి త దనుగుణంగా ప్రణాళికలు రూపొందించి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు ఉద్యాన అధికారులు వ్యవసాయ అధికారులు అట్లాగే వ్యవసాయ విస్తరణ అధికారులు సమన్వయంతో పని చేయాలని రైతు వేదికల ద్వారా రైతులకు ఆయిల్ ఫామ్స్ సాగుపై అవగాహన కల్పించాలని ఆయిల్ ఫామ సాగు వలన కలిగే లాభాలు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సకాలను రైతులకు వివరించి త్వరితగతిన జిల్లా యొక్క ఆయిల్ ఫామ్ సాగును లక్ష్యం పూర్తి అయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ జిల్లా ఉద్యాన అధికారి శ్రీమతి కే సుభాషిని మండలం వ్యవసాయ అధికారులు ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణాధికారులు అట్లాగే ఆయిల్ పెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు

# పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

## మూసీ చుట్టూ ముఖ్యమంత్రి ప్రదక్షిణం

## ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్18 : తెలంగాణ అభివృద్ధి, పాలన చేతకాకే కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మూసీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పాలన చేతకాకే పనికిమాలిన మాటలు, పాగల్ పనులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆడలేక మ్దదెల ఓడు అన్నట్లు పరిపాలన, అభివృద్ధి చేయడం తెలియక మూసీ మురుగులో కాంగ్రెస్ పార్టీ పొర్లుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ నేతలు తమకు అంటిన మూసీ బురదను అందరికీ అందించాలని చూస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రాజెక్టుతోనే హైదరాబాద్ అభివృద్ధి అవుతుందని చెప్పే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది చాలా ఉంది. మూసీ ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే తలసరి ఆదాయంలో (పర్ క్యాపిటా) తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ అయ్యింది. మూసీ ప్రాజెక్టులో రూ.1.50 లక్షల కోట్లు దోచుకోకుండానే జీడీపీ అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానం సాధించింది. బిల్డర్లు, రియల్టర్లను బెదిరించకుండానే ఐటీ ఎగుమతుల్లో బెంగళూరును హైదరాబాద్ దాటేసింది. మీ బడే భాయ్ మోదీ ఐటీఐఆర్ ని రద్దు చేసినా, తెలంగాణకు ఒక్క రూపాయి సహాయం చేయకపోయినా, ఐటీ ఎగుమతుల విషయంలో 2035 నాటికి చేరుకోవాల్సిన టార్గెట్‌ని 11 ఏళ్ల ముందేగానే 2023లో చేర్చిన ఘనత కేసీఆర్ నాయకత్వానిది. దిల్లీకి డబ్బు సంచులు పంపకుండానే తెలంగాణ విత్తన భాండాగారమైంది. దేశంలోనే ధాన్య సిరిగా మారింది. పేదల కంట కన్నీరు లేకుండానే పారిస్, బొగొటా, మెక్సికో సిటీ, మోంటేరియల్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ సిటీ అవార్డును హైదరాబాద్ దక్కించుకుంది. మూసీ నదికి అటు ఇటు అభివృద్ధి, ఆకాశ హర్మ్యాలు కడుతున్నప్పుడు మరి ఫోర్త్ సిటీ ఎందుకు?. మూసీ పక్కన పెట్టుబడి పెట్టేందుకు ఫోర్ బ్రదర్స్ మనీ స్పిన్నింగ్ కోసమా?. ఫ్యూచర్ సిటీ అని పొంకణాలు ఎందుకు ?. కుర్చీలో కూర్చుంటేనో, సమావేశాల్లో తల కిందకీ మీదకీ తిప్పితేనో అభివృద్ధి జరగదు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నా అంటూ ప్రభుత్వ బడి పిల్లల పరువు తీయకు. కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు అద్భుతమైన ఇంగ్లీష్ మాట్లాడతారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు.